తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
ఆదివారం
12 జనవరి 2025
పేజీలు : 08
Follow :

# ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలుకు అధికారులు సంసిద్ధం కావాలి : కలెక్టర్




# నేరేడుచర్లలో నేడు మంత్రి ఉత్తమ్ పర్యటన

## 18.57 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన..



నేరేడుచర్ల జనవరి 11(జనంసాక్షి)
నేరేడుచర్లలో నేడు (ఆదివారం) భారీ నీటిపారుదల శాఖ,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటించునున్నట్లు.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోణతం చిన వెంకట్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరేడుచర్ల పట్టణం,మండలంలో ఎంజీయన్ ఆర్ఇజిఎస్, టియుఎఫ్ ఐడిసి,ఎస్డిఎఫ్,నిధుల నుంచి 18.57 కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు.మున్సిపాలిటీ పరిధిలో,పలు గ్రామాలలో అంతర్గత సిసి రోడ్లు,సిసి డ్రైనేజీలు,గ్రంథాలయ భవనం,టౌన్ హాల్లో మొదటి అంతస్తు భవనం,బీటీ రోడ్ల కు శంకుస్థాపనలు చేసి పనులు ప్రారంభించనున్నారు.మండలంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,మంత్రి ఉత్తమ్ పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

## ఎస్సారెస్పీ ద్వారా రైతంగానికి నీరు అందించాలని రైతుల ధర్నా



ఆత్మకూరు (యస్) (జనంసాక్షి):
రైతాంగానికి ఎస్సారెస్పీ ద్వారా నీరు అందించాలని మండల పరిధిలోని రామోజీ తండా సమీపంలో ఎస్సారెస్పీ కాలువ వద్ద రోడ్డుపై శనివారం రైతులు ధర్నా నిర్వహించారు. రైతుల ధర్నాకు బిజెపి నాయకులు మద్దతు పలికారు. బీజేపీ నాయకులు భానోత్ బిక్కు మాట్లాడుతూ ఎస్సార్ఎస్పీ కాలువ ద్వారా సాగు నీరందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు బోర్ల కింద నార్లు పోసి భూగర్భ జలాలు అడుగంటి బావులు బూర్లు ఎండి పోతున్నాయని అదేవిధంగా 24 గంటల కరెంటు ఇవ్వకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. అదేవిధంగా ఆత్మకూరు మండలానికి అంబులెన్స్ లేక ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు అని తెలిపారు ఈ కార్యక్రమం లో బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు పందిరి రామారెడ్డి, బిజెపి నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ శక్తి క్యాంటిన్ ను ప్రారంభించి ఎమ్మెల్యే వేముల



చిట్యాల జనవరి 11(జనంసాక్షి): చిట్యాలలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళ శక్తి క్యాంటిన్ ను శనివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మహిళలు అందుబాటులో ఉన్న అవకాశాలను ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి చెందుతూ ఎదగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ క్రిష్ణనాయక్, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్ రెడ్డి, మెప్మా టీఎంసీ సరిత, మున్సిపల్ కౌన్సిలర్లు జమాండ్ల జయమ్మ శ్రీనువాస్ రెడ్డి, బెల్లి సత్తయ్య, కోనేటి క్రిష్ణ, పాటి మాదవరెడ్డి, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జడల చినమల్లయ్య, గుత్తా యువసేన అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# గిరిజన ఆదివాసులతో కాంగ్రెస్ పార్టీకి పేగు బంధం ఉంది..

### నానావత్ బాలు నాయక్ దేవరకొండ శాసనసభ్యులు



దేవరకొండ, జనవరి 11(జనంసాక్షి):
గిరిజన ఆదివాసులు సామాజిక, ఆర్థిక, విద్య, అభివృద్ధి పరంగా ఎదగడం కోసం 75 సంవత్సరాల నుండి అనేక సంస్కరణలు తీసుకు వచ్చింది కాంగ్రెస్ పార్టీ అని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. శనివారం నాగార్జున సాగర్ లో ట్రైకర్ చైర్మన్ బెల్లయ్య నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆదివాసీ గిరిజన శిక్షణ తరగతుల ట్రైనింగ్ ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క, నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్డు మరియు భవనముల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ట్రైకర్ ఛైర్మెన్ బెల్లయ్య సహచర ఎమ్మెల్యేలు మరియు ప్రజా ప్రతినిధులతో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు.రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్ల లాంటివని, ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో సహచర ఎమ్మెల్యేలు,జిల్లా నాయకులు, ప్రజా ప్రతినిధులు ,వివిధ అనుబంధ సంఘాల నాయకులు,తరగతుల శిక్షణ నాయకులు నాయకులు, యువజన విభాగ తదితరులు పాల్గొన్నారు.



# పత్రికలు సమాజంలో నిష్పక్షపాతంగా ఉండాలి

### 'జనంసాక్షి' క్యాలండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే కోరం కనకయ్య

టేకులపల్లి,జనవరి 11(జనంసాక్షి):
పత్రికలు సమాజంలో నిష్పక్షపాతంగా ఉండాలని, ప్రజా సమస్యలు వెలికి తీసినప్పుడే పత్రికలకు సరైన గుర్తింపు వస్తుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పేర్కొన్నారు.'జనంసాక్షి' 2025 నూతన క్యాలెండర్ ను శనివారం ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. మండలంలోని సులానగర్ గ్రామంలో మాజీ వైస్ ఎంపీపీ, స్వర్గీయ గుండా నరసింహారెడ్డి గృహంలో ఆయన కూతురు కోరం సింధు సమక్షంలో క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, ఎమ్మెల్యే సోదరుడు కోరం సురేందర్, మాజీ వైస్ ఎంపీపీ ఉండేటి ప్రసాద్, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు రాస మల్ల నరసయ్య, స్థానిక కాంగ్రెస్ నాయకులు బానోతు హనుమ, గుండ రవీందర్ రెడ్డి, కుమ్మరి గురవయ్య, సూరేపల్లి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలుకు అధికారులు సంసిద్ధం కావాలి : జిల్లా కలెక్టర్



నల్లగొండ బ్యూరో,జనవరి11జనం సాక్షి
రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలుకు అధికారులు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. శనివారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పై పథకాల సంసిద్ధత, కార్యాచరణ ప్రణాళిక, పథకం ముఖ్య ఉద్దేశాలు ,విధివిధానాలు, తదితర అంశాలపై జిల్లా అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులు, ఆర్డీవోలతో సమావేశం నిర్వహించారు.శు క్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి,మంత్రులు,రాష్ట్ర స్థాయి అధికారులతో హైదరాబాద్ లో నిర్వహించిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఆయా పథకాల అమలుపై నిర్దేశించిన ఆదేశాలను జిల్లా కలెక్టర్ అధికారులకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుండి అమలు చేయనున్న పథకాలలో రైతు భరోసా కింద వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే ప్రతి సంవత్సరం ఎకరాకు12 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని, భూభారతి (ధరణి పోర్టల్)లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూముల గుర్తింపు, వ్యవసాయ యోగ్యం కానీ భూములను నిర్ధారించే పద్ధతి వివరాలను కలెక్టర్ తెలిపారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబానికి రెండు విడతలుగా విడతకు 6000 రూపాయలు చొప్పున సంవత్సరానికి12 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో నమోదైన భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబం, ఈ పథకం కింద జాబ్ కార్డు కలిగి ఉండి, 2023- 24 సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన వారు అర్హులని తెలిపారు.మరో పథకం కొత్త రేషన్ కార్డులకు సంబంధించి గ్రామ,మున్సిపల్ పట్టణ స్థాయిలో నూతన రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.గ్రామీణ స్థాయిలో ఎంపీడీవోలు,పట్టణ స్థాయిలో మున్సిపల్ కమిషనర్లకు ఈ బాధ్యతను అప్పగించడం జరిగిందని,వన్ స్టేట్ వన్ రేషన్ కార్డు పద్ధతిలో వీటిని పంపిణీ చేయడం జరుగుతుందని, అర్హత కలిగిన వ్యక్తి ఒకే ఒక రేషన్ కార్డులో మాత్రమే ఉండేలా ప్రభుత్వం ఆదేశించిందని వెల్లడించారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి స్థలం ఉండి ఇల్లు లేని వారు,దారిద్ర రేఖకు దిగువానున్న వారు, అద్దె ఇండ్లలో నివాసం ఉండేవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇందులో వితంతువులు,భూమి లేని వ్యవసాయ కార్మికులు,పారిశుధ్య కార్మికులు,వికలాంగులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ నాలుగు పథకాల అమలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన ప్రకారం కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని చెప్పారు.ఈ పథకాల అమలుపై జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అధ్యక్షతన ఈ నెల 12 న ఉమ్మడి నల్గొండ జిల్లా అధికారులతో ఉదయాదిత్య భవన్లో మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. నాలుగు పథకాల అమలుకు గ్రామ,మున్సిపల్ వార్డు స్థాయిలో బృందాలను ఏర్పాటు చేయాలని, బృందాలు ఈ నెల 15 లోగా క్షేత్రస్థాయి పరిశీలన షెడ్యూల్ ని రూపొందించాలని,16 నుండి 20 వరకు క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలని, ఈనెల 21నుండి 24 వరకు గ్రామాలు ,మున్సిపల్ వార్డులలో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించి గ్రామ సభల ఆమోదంతో లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని ,ఆదే సమయంలో అన్ని పథకాల కింద గ్రామసభలలో ఆమోదించిన లబ్ధిదారుల జాబితాలను డేటా ఎంట్రీ పూర్తి చేయాలని, 25 లోగా జిల్లా ఇన్చార్జి మంత్రి చే లబ్ధిదారుల జాబితాను ఆమోదం తీసుకుని,26 నుండి పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. పై కార్యాచరణను దృష్టిలో ఉంచుకొని గ్రామసభల షెడ్యూల్ జాబితాను వెంటనే తయారుచేసి సమర్పించాల్సిందిగా ఆమె ఆదేశించారు.అలాగే ఈ నెల19 నుండి గ్రామాలలో గ్రామసభ షెడ్యూలెస్ పై టామ్ టామ్ ద్వారా ప్రజలకు తెలియజేయాలని, గ్రామసభల షెడ్యూల్ తో పాటు, పై పథకాలపై జిల్లా, మండల స్థాయిలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయాలని,గ్రామ సభల్లో చేసిన తీర్మానాలు,జాబితాలను జాగ్రత్తగా భద్రపరచాలని చెప్పారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ మాట్లాడుతూ పై నాలుగు పథకాలపై రూపొందించాల్సిన షెడ్యూలు, బృందాల ఏర్పాటు, గ్రామ సభల నిర్వహణ,అందుకు తగ్గ ఏర్పాట్లు తదితర అంశాలపై వివరించారు.రైతు భరోసా విధివిధానాలను వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్,నూతన రేషన్ కార్డులపై జిల్లా పౌరసరఫరాల ఆధికారి వెంకటేశ్వర్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పై డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, ఇందిరమ్మ ఇండ్ల పై గృహ నిర్మాణ పి డి రాజ్ కుమార్ తదితరులు వివరించారు.ఈ సమావేశంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,డిఆర్ఓ అమరేందర్, కలెక్టర్ నటరాజ్, అధికారులు పాల్గొన్నారు.



## లక్ష డప్పులు వేయి గొంతుకలు కార్యక్రమాన్ని

# విజయవంతం చేయాలి

### ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ

### మాదిగలంతా భారీ ఎత్తున తరలిరావాలి

రామన్నపేట, జనవరి 11 (జనంసాక్షి):
హైదరాబాదులో ఫిబ్రవరి 7న జరిగే
లక్ష డబ్బులు వేయి గొంతుల సాంస్కృతిక మహా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం గత 30 సంవత్సరాలుగా మాన్య శ్రీ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఎన్నో పోరాటాలు చేశామని, సుప్రీంకోర్టు వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఫిబ్రవరి 7న నిర్వహించ తలపెట్టిన లక్ష డప్పులు వేయి గొంతుల కార్యక్రమం విజయవంతం చేయుటకై మండలంలోని ప్రతి మాదిగ బిడ్డ ఇప్పటినుండే సన్నద్ధం కావాలని కోరారు.

వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమం విజయవంతం చేయడం కొరకు నూతన కమిటీ ఎన్నిక
ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ గా నోముల చిరంజీవి, కో కన్వీనర్ గ్యార కృష్ణ, కొమ్ము నరసింహ, కక్కిరేణి రవీందర్ లను నియమించారు. ఈ సమావేశములో నియోజకవర్గ ఇన్చార్జ్ మేడి శంకర్ మాదిగ, సీనియర్ నాయకులు ఈర్లపల్లి మల్లయ్య మాదిగ, పాపన్న మాదిగ, మాజీ ఎంపీపీ కక్కిరేణి విజయ్, జిల్లా కార్యదర్శి మండల ఇన్చార్జి నల్ల స్వామి మాదిగ, మాదిగ కళామండలి జిల్లా ఉపాధ్యక్షులు నకిరేకంటి రవి, కందాల దేవేందర్, కక్కిరేణి రవీందర్, నోముల యాదగిరి, వంగాల సాయి, ఈర్లపల్లి శివ, నల్ల మచ్చేందర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు








# ఘనంగా వడ్డే ఓబన్న 217వ జయంతి

- దట్టమైన నల్లమల అడవుల్లో సైతం, కుంఫనీ సైన్యాన్ని ఊచకోత కోసి ఉరుకులు పెట్టించిన యోధుడు
- ఓబన్న వీరోచిత పాత్రను, చరిత్రలో తక్కువ చేయడం, అత్యంత దురదృష్టకరం..
- 40లక్షల వడ్డెల ను రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ జాబితాలో చేర్చాలని
- వడ్డెర సంఘం తెలంగాణ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు దేరంగుల రూప

మర్రిగూడ, డిసెంబర్ 11,( జనంసాక్షి) ఘనంగా వడ్డే ఓబన్న 217 వ జయంతి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన వడ్డే ఓబన్న 217 వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఫోటోకు పూలమాల లేసి నివాళు లర్పించారు, ఈ సందర్భంగా వడ్డెర సంఘం తెలంగాణ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు దేరంగుల రూప మాట్లాడుతూ బ్రిటిష్ సైన్యానికి వ్యతిరేకంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరు. ఈ భీకర పోరులో, సైన్యాధ్యక్షుడిగా వడ్డే ఓబన్న పోషించిన వీరోచిత పాత్రను, చరిత్రలో తక్కువ చేయడం, అత్యంత దురదృష్టకరం అని అన్నారు,కనీసం ఇప్పటి నుండైనా, స్వతంత్ర వీరుడు వడ్డే ఓబన్నకు తగినంత గుర్తింపు లభిస్తే, సంచార జాతి వడ్డెర కులానికే కాదు, బడుగు బలహీన వర్గాలందరికీ సంఘంలో గౌరవం లభిస్తుందని భావించి, జనవరి 11న వడ్డే ఓబన్న జయంతిని ఘనంగా జరుపుకుంటున్నాము. ఈ సంచార జాతి స్వతంత్ర వీరుడి, జన్మదిన వేడుకల్లో పాల్గొని, నివాళులు అర్పించి, అతని త్యాగాలు, భావి తరాలకు స్ఫూర్తినిచ్చేలా ప్రాచుర్యం చేయాలని అందరికీ విజ్ఞప్తి చేశారు,రాష్ట్రంలో ఉన్న 40లక్షల వడ్డెల ను రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ జాబితాలో చేర్చడంతో పాటు ఆర్థిక చేయూతనివ్వాలని ప్రభుత్వాన్ని కోరారు,ఎదుగుదలకు ప్రభుత్వం చేయూత ఇవ్వాలని రాష్ట్రంలో 40 లక్షల వడ్డెర జనాభా ఉన్నా రాజకీయ పార్టీలు ఓటు బ్యాంక్గానే చూస్తూ.. ఏడు దశాబ్దాలుగా ఏప్రభుత్వమూ వడ్డెరల అభివృద్ధికి తోడ్పాటు అందించలేదన్నారు. ఎస్టీల్లో చేర్చడంతోపాటు అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చే పార్టీకే ఎన్నికల్లో మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓసంగీత, డిప్యూటీ డైరెక్టర్ బిసి వెల్ఫేర్ బి కేశురాం , అసిస్టెంట్ బీసీ డెవలప్మెంట్ ఆఫీసర్ పల్లపు రమేష్, మాధవరెడ్డి అడిషనల్ స్పెషల్ ఆఫీసర్ నారాయణ మరియు బిసి వసతి గృహ సంక్షేమ అధికారులు మరియు మంజల ,నాగేష్ ,ఓర్స రాజు, ఓర్స వెంకట్రావు ,కొమ్మరి సత్యనారాయణ, బోధస్ కొండల్,బోదాసు నరసింహ, బోదాసు కృష్ణయ్య, వరికుప్పల తిరుమలేష్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు,దేరంగుల రాము పాల్గొన్నారు

# క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయం

## పిఏసిఎస్ చైర్మన్ జాల నరసింహారెడ్డి

చందంపేట జనం సాక్షి జనవరి 11
నల్లగొండ జిల్లా చందంపేట మండలం చిత్రియాల గ్రామంలో శనివారం జాలే ఉండాలమ్మా -వెంకటరెడ్డి స్మార్త క్రికెట్ టోర్నమెంట్ టిపిసిసి మెంబర్ పిఏసిఎస్ చైర్మన్ జాల నరసింహారెడ్డి జె పి ఆర్ ఇన్ఫ్రా ఎండి జాల తిలక్ రెడ్డి సహకారంతో ఒకటవ బహుమతి 27,000 రెండవ బహుమతి బందెల తిరుపతయ్య యాదవ్ 18000 మూడవ బహుమతి ఇప్ప ప్రవీణ్ రెడ్డి 9000 అందిస్తున్నట్లు చెప్పారు ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న పిఏసిఎస్ చైర్మన్ జాల నరసింహ రెడ్డి రిబ్బన్ను కట్ చేసి క్రికెట్ అభిమానులను ఉత్సాహపరుస్తూ బ్యాట్ పట్టి ఆడిన అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఆటలు పాటలు యువతకు ఎంతో స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తాయని క్రీడాలు జాతీయ భవాని పెంపొందిస్తాయని క్రీడల్లో మానసిక ఉల్లాసం ఉంటుందని యువతకు విద్యతో పాటు ప్రతి ఆటల్లో కూడా రాణించాలని మారుమూల గ్రామాల నుండి చదువులో కానీ ఆటపాటల్లో కానీ ఎవరికి ఏ సహాయం కావాలన్నా జాల బ్రదర్స్ కుటుంబం ప్రతి ఒక్కరికి అండగా ఉంటుందని చిత్రియాల గ్రామంలో ప్రతి పండగకు అండాలమ్మ వెంకటరెడ్డి ట్రస్టు ద్వారా కార్యక్రమాలు నిర్వహించి గత దసరా పండుగ రోజు బతుకమ్మను మంచిగా ఏర్పాటు చేసిన వాళ్లకు బహుమతులు ఇవ్వడం జరిగిందని మళ్లీ సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించి అందరికీ ట్రస్టు ద్వారా బహుమతులు ఇవ్వడం జరుగుతుందని వారు మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రాము చౌహన్, మార్కెట్ డైరెక్టర్ రాజు, సిపిఐ మండల కార్యదర్శి ఉప్పునూతల వెంకటయ్య, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు బందెల వెంకటయ్య ,సిసి బ్యాంక్ డైరెక్టర్ దేవుని



అంకులు ,బడేటి కిష్టయ్య, బలగోని నిరంజన్ ,మాజీ సర్పంచ్ అంజయ్య, ఉపసర్పంచ్ యాదయ్య, బాలు నాయక్ యువత తదితరులు పాల్గొన్నారు.



## ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ సాయికుమార్ చే గంగపుత్రుల క్యాలెండర్ ఆవిష్కరణ

రామన్నపేట జనవరి 11 (జనంసాక్షి):
మండలంలోని మునిపంపుల గ్రామానికి చెందిన గంగ పుత్రులు కాయ కుటుంబ సభ్యుల కమిటి ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ శనివారం హైదరాబాద్ మత్స్యశాఖ భవనంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మునిపంపుల గ్రామానికి చెందిన గంగపుత్రులు కాయ కుటుంబ సభ్యులు ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాయ ఆంజనేయులు, కాయ వెంకటేష్, కాయ ఉపేందర్,కాయ కరుణాకర్,కాయ రాము,కాయ సాయిబాబా,కాయ గణేష్,కాయ మధుబాబు సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## దొంతం బుచ్చమ్మ దశదినకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే..



చింతపల్లి జనవరి 11(జనం సాక్షి) చింతపల్లి మండలం వింజమూర్ గ్రామానికి చెందిన మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి తల్లి బుచ్చమ్మ గత కొన్ని రోజుల క్రితం మరణించగా ఆమె దశదినకర్మ సందర్భంగా దొంతం బుచ్చమ్మ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, సిరాజ్ ఖాన్, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, హరినాయక్, కాయితి జితేందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ యాదవ్, నర్సిరెడ్డి, గుణమోని కొండల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## నిషేధిత చైనా మాంజా అమ్మినా వాడినా కఠిన చర్యలు: సిఐ ధనుంజయ



కొండమల్లేపల్లి, జనవరి 11 జనంసాక్షి సంక్రాంతి సందర్భంగా కొండమల్లేపల్లి సర్కిల్ పరిధిలోని వ్యాపారస్తులు ప్రజలు చిన్నపిల్లలు పెద్దలు సరదా కోసం ఎగరవేసే పతంగులకు నైలాన్, సింథటిక్ తో తయారుచేసిన నిషేధిత చైనా మాంజా వాడి పడేయడం వలన ప్రజలకు పక్షులకు ప్రమాదాలు వాటిల్లే అవకాశాలు ఉన్నాయని సిఐ ధనుంజయ తెలిపారు. కొండమల్లేపల్లి, పీ.ఏ పల్లి, గుడిపల్లి, గుర్రంపోడు మండలాల వ్యాపారస్తులు నిషేధిత చైనా మాంజ విక్రయిస్తే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజను విక్రయించవద్దని ఆదేశించారు. ప్రభుత్వ నిషేధిత చైనా మాంజా కలిగి ఉన్నా ఇతరులకు అమ్మినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు.నైలాన్ సింథటిక్ దారాలతో తయారు చేసే చైనా మాంజాలతో మనుషులతో పాటు ఎగిరే పక్షులకు ప్రమాదకరమని అన్నారు రోడ్డుపై మోటార్ సైకిల్ తో వెళ్లే వారికి కూడా మెడకు, కాళ్లకు చుట్టుకొని చనిపోయిన సంఘటనలు జరిగాయన్నారు. పర్యావరణానికి విపత్తుగా కావడంతో జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు చైనా మాంజా విక్రయాలు వినియోగంపై ప్రత్యేక దృష్టి సాధించడం జరిగిందన్నారు.ఎవరైనా చైనా మాంజను విక్రయిస్తున్నా కలిగి ఉన్నా సమాచారాన్ని వెంటనే పోలీసులకు కానీ డయల్ 100 కానీ సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లు వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.



# సైన్స్ ల్యాబ్ నిర్మాణ పనులు ప్రారంభం..

నేరేడుచర్ల, జనవరి 11 (జనంసాక్షి)న్యూస్ :
“పీఎం శ్రీ” స్కీమ్ లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్లకు మంజూరైన సైన్స్ ల్యాబ్ నిర్మాణ పనులను శనివారం పాఠశాలలో పురపాలిక చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, వైస్ చైర్మన్ అలక సరిత, స్థానిక వార్డు కౌన్సిలర్ అమరారపు లలితలు, కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, ఏఈ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి, భరత్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన నియామకం

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
తెలంగాణ రాష్ట్ర మెడికల్ అండ్ హెల్త్ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా జిల్లాకు చెందిన లాదినేని రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇటీవల హైదరాబాదులోని సచివాలయంలో జరిగిన యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తనను ఎన్నుకున్నట్లు శనివారం ఒక ప్రకటనలో ఆయన తెలిపారు. సంఘ రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం శ్రీనివాస్, నియామక పత్రం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బి.సుభాష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి. రఫీయుద్దీన్, ట్రెజరర్ ఎన్. బిక్షపతి, వైస్ ప్రెసిడెంట్ గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.






## ఆశా వర్కర్లకు చీరల పంపిణీ

నేరేడుచర్ల జనవరి 11(జనంసాక్షి):
మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న ఆశా వర్కర్లకు ప్రముఖ వ్యాపారవేత్త రావులపల్లి ప్రసాద్ అరుణ దంపతులు అందజేసిన చీరలను శనివారం మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ వైస్ చైర్మన్ అలకసరితలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఆశా వర్కర్ల సేవలను గుర్తించి చీరలను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డ్ కౌన్సిలర్ వేమూరి నాగవేణి, మాజీ సర్పంచ్ కొనతం సత్యనారాయణ రెడ్డి, న్యాయవాది సుంకరి ప్రదీప్తి, సుబ్బారావు, పూర్ణ, తిరుపతమ్మ ,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## సుభద్ర పార్థివ దేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

రామన్నపేట, జనవరి 11 (జనంసాక్షి):
మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన జిల్లాల వెంకటయ్య భార్య జిల్లాల సుభద్ర రామన్నపేట పట్టణ కేంద్రంలో శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ పూస బాలమణి బాల నరసింహ మృతురాలి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు పూస బాలకిషన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్ద గోని వెంకటేశం, మందడి గోపాల్ రెడ్డి,పాదం సత్యనారాయణ, కొండం లింగారెడ్డి, మల్లం మల్లయ్య మండల జానీ, బంధారపు వెంకటేష్, గర్దాస్ రాగోలు, కేస కిరణ్, రాధారపు మహేష్,కనకబోయిన వెంకటేష్, కంబాలపల్లి నర్సింహా, పబ్బు మచ్చెందర్ , కేస సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# అరుగ్యారంటీలు అమల చేయాలని తుంగతుర్తిలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల ధర్నా

తుంగతుర్తి జనవరి 11 (జనం సాక్షి) ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీ హామీలను అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ మాజీ ఎంపీపీ తాడికొండ సీతయ్య అన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గారెంటీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ శనివారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి మెయిన్ రోడ్ పై ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి రాగానే అట్టి హామీలను తుంగలో తొక్కారని విమర్శించారు రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పడానికి పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని అన్నారు. అంతకుముందు పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని మరోసారి మోసం చేసి స్థానిక ఎన్నికలలో ఓట్లు దండుకోవడానికి ముందుకు వస్తుందని అన్నారు ఇందిరమ్మ ఇండ్లు. రైతు భరోసా. రైతు కూలీలకు 12 వేల రూపాయలు ఇస్తామంటూ మరోసారి ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఐకమత్యంతో పనిచేసి తమ సత్తా ఏమిటో కాంగ్రెస్ పార్టీకి చూపించాలన్నారు. భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్. దొంగరి శ్రీనివాస్. మట్టిపల్లి శ్రీశైలం. గోపగాని శ్రీనివాస్. తడక మల్ల రవికుమార్. గోపగాని వెంకన్న గాజుల యాదగిరి. ఉప్పుల నాగమల్లు. కొండగడుపుల నాగయ్య.. లాకావత్ దశరద.. వీరన్న నాయక్. విజయ్ నాయక్. తెద్దు హరిబాబు. దూదిగాని లింగయ్య.. గునిగంటియాదగిరి. గుండాగానీ సూర్యప్రకాష్.. వెలుగు భాస్కర్. మట్టిపెల్లి వెంకట్. జటంగి రవి. గుగులోతు





రవి. వెంకట్ నర్సు. మల్లెపాక రాములు. గుడిపాటి వీరయ్య. వీరునాయక్. శంకర్ నాయక్.. కొల్లూరి మహేందర్. అంగోతు నరేష్ గుగులోతు విరోజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

## ఎంపీ చామల ని విమర్శించే స్థాయి రావుల శ్రీధర్ రెడ్డి కి లేదు

**మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గాదె శోభారాణి**



రామన్నపేట, జనవరి 11 (జనంసాక్షి): భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ని విమర్శించే స్థాయి బి ఆర్ ఎస్ నేత రావుల శ్రీధర్ రెడ్డి కి లేదని మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గాదె శోభారాణి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థి నాయకునిగా, యువజన కాంగ్రెస్ నాయకునిగా పనిచేసిన చామల కిరణ్ కుమార్ రెడ్డి అనేక ఆటుపోట్లను,లాఠీ దెబ్బలను తట్టుకుని రాజకీయాలలో పైకి ఎదిగారని, చామల కిరణ్ కుమార్ రెడ్డి విద్యార్థి దశలో రాజకీయాలకు వచ్చినప్పుడు రావుల శ్రీధర్ రెడ్డి రాజకీయాలంటే ఏంటో కూడా తెలవదన్నారు.కేవలం కేటీఆర్ ,కేసీఆర్ మెప్పుకోసం శ్రీధర్ రెడ్డి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పై అసమర్ధ ఆరోపణలు చేస్తే ప్రజలు సహించరని హెచ్చరించారు. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డితో పోటీ పడడం నక్కకు నాగలోకానికి ఉన్న తేడాగా ఉందన్నారు.



## జయ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): జిల్లా కేంద్రంలోని జయ ఒలంపియాడ్ పాఠశాలలో శనివారం సంక్రాంతి సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలో పాఠశాల విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని ప్రాంగణాన్ని రంగు రంగుల ముగ్గులతో అలంకరించారు. ముగ్గుల పోటీలో వందలాది మంది విద్యార్థినులు పాల్గొన్నారు. పోటీ అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో సంక్రాంతి సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ మాట్లాడుతూ విద్యార్థులకు చదువులు ఆటపాటలే కాకుండా సంస్కృతి సాంప్రదాయాలు, పండుగల విశిష్టతల గురించి తెలుసుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు సంక్రాంతి పండుగ విశిష్టతను తెలిపే విధంగా హరిదాసులు, గంగిరెద్దులు, పతంగులను, ముగ్గులలో రంగు రంగులతో వేసి పాఠశాల ప్రాంగణం అంతా ఆహ్లాదకర వాతావరణం ఏర్పడేలా చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చిట్యాల పట్టణ బిజెపి అధ్యక్షునిగా నరేష్ గౌడ్



చిట్యాల జనవరి 11 (జనం సాక్షి) చిట్యాల బీజేపీ అధ్యక్షులుగా చిట్యాల మున్సిపాలిటీ ఒకటో వార్డు శివనేనిగూడెంకి చెందిన గుండాల నరేష్ గౌడ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నరేష్ గౌడ్ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి,ఎన్నికల ఇన్చార్జి కట్ట సుధాకర్ రెడ్డి, రాష్ట్ర, జిల్లా నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని నాకు ఇచ్చిన బాధ్యతను పార్టీ ఎదుగుదలకు ప్రజా సమస్యల మీద నిరంతరం పోరాటం చేస్తూ నాయకులకు కార్యకర్తలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ పార్టీ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు దిశగా సాగే విధంగా కృషి చేస్తానని తెలపడం జరిగింది.

## ఫిబ్రవరి 7న లక్ష డప్పులతో.. మాదిగల గుండె చప్పుడు

**ప్రపంచానికి మాదిగల గోడు తెలిసేలా**

**లక్ష డప్పులతో మాదిగల గుండె చప్పుడు**

**డప్పు చప్పుడుతోనే ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకులను ఓడిస్తాం**

**ఎమ్మార్పీఎస్ మర్రిగూడ మండల అధ్యక్షుడు ముదిగొండ రమేష్**



మర్రిగూడ, డిసెంబర్ 11( జనంసాక్షి) వంద డప్పులతో గ్రామాలకు వెళ్లి లక్ష డప్పులతో హైదరాబాద్ కు తిరిగి వస్తామని, డప్పు చప్పుడుతోనే ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకులను ఓడిస్తామని ఎమ్మార్పీఎస్ మర్రిగూడ మండల అధ్యక్షుడు ముదిగొండ రమేష్ హెచ్చరించారు. ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో ప్రపంచానికి మాదిగల గోడు తెలిసేలా లక్ష డప్పులతో మాదిగల గుండె చప్పుడు వినిపిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయడం కోసం గురువారం మర్రిగూడ మండల కేంద్రంలో డప్పులు వాయించి ప్రారంభించారు. ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ తుదిదశకు చేరిందని, అంతిమ ఘట్టాన్ని పూర్తి చేయాల్సిన బాధ్యత మాదిగ కళాకారులపై ఉందన్నారు. అసెం బ్లీలో లో సీఎం రేవంత్రెడ్డి సుప్రీంకోర్టు తీర్పు మేరకు విద్య, ఉద్యోగాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని ప్రకటించి, అమలు చేయకుండా జాప్యం చేయడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు.

## చేనేతల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పున్న రమేష్**



రామన్నపేట, జనవరి 11 (జనంసాక్షి): చేనేతల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని పార్టీ సీనియర్ నాయకులు పున్న రమేష్ అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో చేనేతలకు రాష్ట్ర ప్రభుత్వం అభయ హస్తం పథకం ప్రారంభించిందని తెలిపారు. 2024-25 సంవత్సరంలో 168 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. చేనేత కార్మికునికి సంవత్సరానికి 18 వేల రూపాయలు అనుబంధ కార్మికులకి 6000 వారి ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తుందని, చేనేతల కష్టాలు తెలుసుకొని అభయ హస్తం పథకం జీవోను ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందని అన్నారు. తెలంగాణ నేతన్న పొదుపు పథకం, నేతన్న బీమా, నేతన్న భరోసా పథకాలకు సంబంధించి జీవోను ప్రభుత్వం విడుదల చేసిందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, శైలజ రామయ్యర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## సాగర్ ఐ.పి.ఎస్ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



నాగార్జునసాగర్,10(జనంసాక్షి) నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని ఇండియన్ ప్రిన్సెస్ స్కూల్ లో సంక్రాంతి సంబరాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలు, రంగవల్లులతో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ముగ్గులు వేసిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. ఈసందర్భముగా పాఠశాల ప్రిన్సిపాల్ జ్యాన్సెస్ మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలను ఎప్పటికీ మరువరాదని, భారతదేశం అన్ని దేశాల సంప్రదాయాలకు మూలమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్.హృదయ రాజు,పాఠశాల ఉపాధ్యాయులు. ఉపేంద్ర, వరలక్ష్మి,సుజాత, రాధ, అరుణ, ఝాన్సీ, ఇందిర,అనూష, ఉష,రుతు,హసీనా,రాజారాని విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

**ఓబన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వడ్డెర సంఘం నాయకులు**



రామన్నపేట, జనవరి 11 (జనంసాక్షి) : స్వాతంత్ర్య ఉద్యమాలు చేసి జాతి ఉనికిని చాటుకున్న గొప్ప వ్యక్తి వడ్డె ఓబన్న అని రామన్నపేట వడ్డెర సంఘం నాయకులు పేర్కొన్నా రు. పట్టణ కేంద్రంలోని స్థానిక సుభాష్ సెంటర్ లో శనివారం వడ్డె ఓబన్న జయంతిని వడ్డెర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వడ్డెర హక్కుల సాధనకై ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్తామని ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు పల్లపు దుర్గయ్య, దండుగుల సమ్మయ్య, గొలుసుల ప్రసాద్, పల్లపు రవి, దండుగుల శివరంజన్, శివరాత్రి సమ్మయ్య, గండికోట రాములు, దండుగుల రాములు, శివరాత్రి రాజు, గొలుసుల రాజు, రాపోలు ఉపేందర్, పల్లపు అంజయ్య, తన్నీరు కృష్ణారావు, తన్నీరు దుర్గాప్రసాద్, గుంజె యాదగిరి, గుంజె గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# చురుకైన కార్యకర్త దారావత్ సాంక్రియ

## నివాళ్లు అర్పించిన సీపీఐ(ఎం) నేత భూక్యా వీరభద్రం

కారేపల్లి, జనవరి11(జనంసాక్షి):
కారేపల్లి మండలం చీమలపాడు ప్రాంతంలో సీపీఐ(ఎం) అభివృద్ధికి పాటుపడిన చురుకైన కార్యకర్త దారావత్ సాంక్రియ అని సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. శనివారం పాటిమీదిగుంపులో దారావత్ సాంక్రియ సంస్మరణ కార్యక్రమంలో జరిగింది. మృతుడు సాంక్రియ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కుటుంబ సభ్యులు దారావత్ చక్రవర్తి, సంతు, సైదులు ను పరామర్శించారు. ఈసందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ పేదల పక్షాన నిలబడి పోరాటాలు చేసిన అమరుల త్యాగాలు మరువలేనివన్నారు. సీపీఐ(ఎం) పోరాట ఫలితంగానే పోడుకు హక్కులు, పంటలకు మద్దతు ధరకు కొనుగోలు, ఉపాధీ హామీ పని వంటి పథకాలు సాధించుకున్నామన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, ధనమ్మ, పుల్లయ్య, ఎరిపోతుల భద్రయ్య, గిరిజన సంఘం మండల అధ్యక్షులు అజ్మీర శోభన్‌నాయక్, వీరసామ్మట, దారావత్ సైదులునాయక్, దారావత్ బుజ్జి, సర్వయ్య, దారావత్ వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలపై అవగాహన : కారేపల్లి ఎస్సై



కారేపల్లి, జనవరి11(జనంసాక్షి) :
కారేపల్లి పోలీసుల ఆధ్వర్యంలో శనివారం రోడ్డు ప్రమాదాల నివారణకు సూచికలను ఏర్పాటు చేశారు. గ్రామ కూడళ్లలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా కారేపల్లి ఎస్సై ఎన్.రాజారాం ఆధ్వర్యంలో పోలీసులు ప్రమాదం జరిగిన వెంటనే బాధితులకు చేయవల్సిన ప్రథమ చికిత్స పై డెమో ప్రదర్శించారు. మండల పరిధిలోని రోడ్ల మూల మలుపులు, డివైడర్ల వద్ద రేడియం స్టిక్కర్లను అంటిస్తున్నట్లు ఎస్సై రాజారాం తెలిపారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపటం వంటివి ప్రమాదాలకు మూలమన్నారు. ప్రమాదాలను నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

### అమర్‌సింగ్‌కు నివాళ్లు అర్పించిన కాంగ్రెస్ నేతలు

### మాజీ సర్పంచ్ భద్రి కి పరామర్శ



కారేపల్లి, జనవరి11(జనంసాక్షి) : కారేపల్లి మండలం దుబ్బతండా మాజీ సర్పంచ్ బానోత్ భద్రి భర్త అమర్‌సింగ్ సంస్మరణ కార్యక్రమం శనివారం కారేపల్లిలో జరిగింది. ఈ కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు హాజరై అమర్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. మాజీ సర్పంచ్ భద్రి, వారి కుమారులు సంతోష్, గోపాలకృష్ణ లను పరామర్శించి సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో కారేపల్లి, కామేపల్లి సొసైటీ చైర్మన్లు దుగ్గినేని శ్రీనివాసరావు, వీరభద్రం, వైరా ఎమ్మెల్యే కుమారుడు మాలోత్ విష్ణు, కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, బానోత్ రాంమూర్తి, గుగులోత్ శ్రీను, ఇమ్మడి తిరుపతిరావు, దారావత్ భద్రునాయక్, గడ్డం వెంకటేశ్వర్లు, బానోత్ రుప్లానాయక్,అడ్డగోడ ఐలయ్య, బానోత్ దేవ్లానాయక్, పెద్దబోయిన ఉమశంకర్, ఎండీ.యాకూబ్‌అలీ, బానోత్ హీరాలాల్, కుర్సం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో 5వ తరగతి, బ్యాక్ లాగ్ ఖాళీల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

పాల్వంచ, జనవరి 11 (జనంసాక్షి) :
గురుకులాల్లో 5వ తరగతి, బ్యాక్ లాగ్ ఖాళీల ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కిన్నెరసాని గురుకుల గిరిజన కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ శ్యామ్‌కుమార్ ఏ ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంగ్లీష్ మీడియం బోధనతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు ప్రతిష్టాత్మకంగా నిర్వహింపబడుతున్న ఆయా గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలకు ఉమ్మడి ప్రవేశ పరీక్ష నోటిఫికేషన్‌ను తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ విడుదల చేసిందన్నారు. దీనిలో భాగంగా ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు మీసేవ లేదా ఇంటర్నెట్ కేంద్రాలలో ఆధార్ కార్డు, బోనఫైడ్ సర్టిఫికెట్/ బర్త్ సర్టిఫికెట్, పాస్ ఫోటో, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రం, మొబైల్ నెంబర్ తో రూ.100 పరీక్ష ఫీజు రుసుముతో దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. దానికి తుది గడువు 01.02.2025 వరకు ఉందని అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి ప్రవేశ పరీక్ష 23. 02. 2025 ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యార్థులకు కేటాయించిన కేంద్రాలలో నిర్వహించబడుతుందని తెలిపారు.





## బీజేపీ మండల అధ్యక్షుడు

## బండ మధుకర్ రెడ్డి కి ఘన సన్మానం

## సన్మానించిన బీజేపీ నాయకులు

రామన్నపేట, జనవరి 11 (జనంసాక్షి):
రామన్నపేట మండల బీజేపీ పార్టీ నూతన అధ్యక్షులు గా ఎన్నికైన బండ మధుకర్ రెడ్డి ని శనివారం మండల కేంద్రంలో నియోజకవర్గ ఇన్చార్జి, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకరికంటి మొగులయ్య, జిల్లా కార్యదర్శి శివకృష్ణ ల అధ్వర్యంలో బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వనం అంజయ్య, జిల్లా నాయకులు గునుగుంట్ల సాయన్న, నార్కట్ పల్లి మండల అధ్యక్షులు కొరివి శంకర్, బిజెపి నాయకులు బట్టి రమేష్, మల్లికార్జున్, రమేష్, రాములు, బెల్లి లింగస్వామి, శ్రీనివాస్, శివ, గురుకు సైదులు, గణేష్, అజయ్, సురేష్, శివరంజన్, పున్న రమేష్, నోముల శ్రీను, భాస్కర్, సుదర్శన్, ఏనూతుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## చల్లా లక్ష్మికాంత్ దంపతుల ఆధ్వర్యంలో

## కుడారై మహోత్సవం

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
సూర్యాపేట పట్టణంలోని బొడ్రాయి బజార్ నందు గల వేదాంత భజన మందిరం నందు ప్రముఖ వ్యాపారవేత్త చల్లా లక్ష్మికాంత్ ఆధ్వర్యంలో ధనుర్మాసం సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి గోదాదేవిలకు నైవేద్యంగా వెన్నను సమర్పించే కుడారై మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చల్లా లక్ష్మికాంత్ శృతి దంపతులు ఆలయంలో జరిగిన పూజలో పాల్గొని 108 గిన్నెల కుడారై పాయసంను భక్తులకు అందజేశారు.అనంతరం ఆలయ చైర్మన్ రాచర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి వేదాంత భజన మందిరం నందు చల్లా లక్ష్మికాంత్ ఆధ్వర్యంలో భక్తులకు కుడారై పాయసం అందిస్తున్నారని, వారికి భగవంతుని ఆశీస్సులు ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి నకరకంటి నాగరాజు, కోశాధికారి సోమ అశోక్, పబ్లిక్ క్లబ్ ఇసి మెంబర్ రాచకొండ శ్రీనివాస్, వాసవి క్లబ్ జడ్సి చల్లా లక్ష్మయ్య, శీలా శంకర్, చిత్తలూరి శ్రీధర్, చల్లా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

రామన్నపేట, జనవరి 11 (జనంసాక్షి):
మండలంలోని నిధానపల్లి గ్రామానికి చెందిన



నారపాక చంద్రమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ గుత్తా నరసింహారెడ్డి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.

# కొత్తగూడెం కార్పొరేషన్ చేసే ఆలోచన విరమించుకోవాలి

పాల్వంచ, జనవరి 11 (జనంసాక్షి) :
ఏజెన్సీ ప్రాంతాలను కలుపుకొని కొత్తగూడెం కార్పొరేషన్ చేసే ఆలోచన విరమించుకోవాలి సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు సభావత్ శ్రీనివాస్ నాయక్ పేర్కొన్నారు. కొత్తగూడెం పట్టణ కేంద్రం శనివారం జరిగిన సేవాలాల్ సేన ముఖ్య నాయకులు సమావేశంలో శ్రీనివాస నాయక్ మాట్లాడుతూ కొత్తగూడెం పరిధిలోని రామవరం పాల్వంచ ఏజెన్సీ ప్రాంతం, సుజాతనగర్ మండల పరిధిలోని ఏడు గ్రామపంచాయతీ లను కలుపుతూ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ముమ్మాటికి గిరిజన హక్కులను, హరించడమే అవుతుందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే గిరిజనులకు రావాల్సిన ఫలాలు, హక్కులు, చట్టాలు నీరు గారే ప్రమాదం ఉందన్నారు. కార్పొరేషన్ వ్యవస్థకు కార్పొరేట్ రియల్ ఎస్టేట్ వ్యాపారు లకు లబ్ది చేకూరే విధంగా ఈ ఏర్పాటు ఉందని ఆయన ధ్వజమెత్తారు. గిరిజన చట్టాలు హక్కులను కాలరాసే విధంగా మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వల్ల 1/70 పిసా చట్టాల పరిరక్షణ ప్రశ్నార్థకంగా మారుతుందని, ఉపాధి గ్రామీణ పథకం గిరిజనులు, రియల్ ఎస్టేట్ , కార్పొరేట్ శక్తులతో గిరిజనేతరుల మెప్పు కోసమే కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు తెరమీదకు తీసు కొస్తున్నారని చెప్పారు. దీన్ని తిప్పి కొట్టడానికి ఈనెల 20న సేవాలాల్ సేన ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమానికి



పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు గుగులోత్ బద్రు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ శ్రీనివాస్ నాయక్, విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు నాగేష్, సేవాలాల్ సేన సుజాతనగర్ మండల అధ్యక్షు లు రమేష్ నాయక్, వంశీ రాథోడ్, రాజా నాయక్, వీరేందర్ నాయక్, వినోద్ నాయక్, ప్రశాంత్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.




## కార్మిక వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఒబన్న జయంతి వేడుక

భద్రాచలం, జనవరి 11, (జనం సాక్షి):
తెల్లదొరలను గడగడలాడించిన చరిత్ర వడ్డే ఓబన్నది అని వడ్డెర సంఘం నాయకులు అన్నారు. శనివారం స్థానిక ఆదర్శనగర్ కాలనీలో వడ్డే ఓబన్న 207 వ జయంతి వేడుకలు కార్మిక వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వడ్డెర నాయకులు ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రథమ స్వాతంత్ర సంగ్రామానికంటే ముందే వడ్డే ఓబన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సేనాధిపతిగా బ్రిటిష్ వారి సేనలపై సమరసింహంలా విరుచుకుపడి 3వేల మంది బ్రిటిష్ సైనికులను మట్టు పెట్టారన్నారు. దట్టమైన నల్లమల అడవుల్లో సైతం, కుంఫనీ సైన్యాన్ని ఊచకోత కోసి పరుగులు పెట్టించిన ఓబన్న పోరాటాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో గుంజా చెన్నకేశవ, కందికొండ సాయి, దండుగుల రామకృష్ణ, గుంజ కేశవ, వేముల సంతోష్, కోట గంగయ్య, పల్లపు సమయ్య, తురక రామకృష్ణ, దేవర్ల వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## వద్దిరెడ్డి లక్ష్మారెడ్డి కు నివాళులర్పించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి



గుర్రంపోడు మండలం జనవరి 11 జనంసాక్షి
గుర్రంపోడు మండలా కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు వద్ధిరెడ్డి లక్ష్మారెడ్డి అనారోగ్య కారణాలతో ఈనెల 8వ తేదీన మృతి చెందగా బుధవారం వద్ధి రెడ్డి లక్ష్మారెడ్డి జ్ఞాపకార్థం మండల కేంద్రంలో వారి కుమారులు సీనియర్ రిపోర్టర్ (ఈనాడు) వద్దిరెడ్డి చంద్రశేఖర్ వద్దిరెడ్డి మధు వద్ధిరెడ్డి నర్సిరెడ్డి సంయుక్తంగా నిర్వహించిన సంతాప సభలో గుర్రంపోడు మండలం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి, రాజేష్ . కునూరు సైదిరెడ్డి, మేకల నాగిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేటలోని జయ పాఠశాలలో ఘనంగా ముగ్గుల పోటీలు

## మున్సిపల్ రాష్ట్ర2వ మహాసభను జయప్రదంచేయండి- టియుసిఐ

◆ **వాటర్ సప్లై కార్మికులకు మేడే కానుక వర్తింప చేయాలి**

◆ **కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి**



ఇల్లందు జనవరి 11 జనంసాక్షి:
తెలంగాణ రాష్ట్రంలో 17 మున్సిపల్ కార్పొరేషన్ 129 మున్సిపాలిటీలలో సుమారు 60 వేల మంది కాంట్రాక్టు ఔట్సోర్సింగ్, కార్మికులు ఉన్నారు. పట్టణాలను పరిశుభ్రంగా ఉంచి ప్రజలను రోగాల బారిన పడకుండా కాపాడే వారే మున్సిపల్ కార్మికులన్నారు. ఇలా ప్రజల కోసం పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయకపోవడం గత పాలకవర్గాల తప్పిదమన్నారు. ఈరోజు ఎల్లన్న భవనంలో తెలంగాణ ప్రగతిశీలామున్సిపల్ వర్కర్స్ యూనియన్, టియుసిఐ ఆధ్వర్యంలో మహాసభకు ముద్రించిన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ, ఈనెల 19న మహబూబాబాద్ లో జరిగే తెలంగాణ మున్సిపల్ రెండో మహా సభను జయప్రదం చేయాలన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వం మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కార్మికులకు, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వవలసి ఉండగా కేవలం 15,600 మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నది అన్నారు మేడే కానుక కేవలం శానిటేషన్ కార్మికులకే ఇవ్వటం ఇంజనీర్ విభాగం వాటర్ సప్లై కార్మికులకు మేడే కానుక ఇవ్వకపోవడం కరోనా కష్టకాలంలో కూడా పారితోషకం 5,000 వేల రూపాయలు,వాటర్ సప్లై కార్మికులకు ఇవ్వకుండా వివక్ష చూపిందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మున్సిపాలిటీలలో పనిచేస్తున్న వాటర్ సప్లై కార్మికులందరికీ కూడా మేడే కానుక ప్రకటించిన వెయ్యి రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 19 ఆదివారం నా మహబూబాబాద్ లో జరిగే మున్సిపల్ రెండో మహాసభ పేరాల కట్టయ్య భవన్ లో మున్సిపల్ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుసి ఐ, ఏరియా కమిటీ నాయకులు మాట్ల శ్రీను మున్సిపల్ రాష్ట్ర నాయకులు చెడుపాక కుమార్, బోయపోతుల వెంకన్న, వాటర్ సప్లై అధ్యక్షులు మహేష్, సంపత్, టాటా మ్యాజిక్ కార్యదర్శి రాజేష్, జలంధర్ రెడ్డి, వీరస్వామి, కొమరయ్య, శంకర్, రాజు, పాల్గొన్నారు.



## లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో ముందస్తుసంక్రాంతి సంబరాలు

భద్రాచలం, జనవరి 11 (జనం సాక్షి):
పట్టణంలోని స్థానిక లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆవరణలో శనివారం నిర్వహించిన ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. సందర్భంగా ఉపాధ్యాయులు సంక్రాంతి ప్రాముఖ్యత, ప్రాధాన్యత గురించి విద్యార్థులకు తెలిసే విధంగా భోగిమంటలు వేసి, ముగ్గుల పోటీలు నిర్వహించి, చిన్నారులకు భోగి పండ్లు పోసి, పతంగులు ఎగర వేసి ఉల్లాసభరిత వాతావరణంలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్లు మాగంటి శ్రీనివాస వరప్రసాద్ బాబు, మాగంటి రమేష్ బాబు మాట్లాడుతూ సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించిన ఘడియలను మకర సంక్రాంతిగా పిలుస్తారని ఇటువంటి మకర సంక్రాంతి దేశానికి వెన్నముకగా నిలిచే రైతుల పండగ అన్నారు. సంక్రాంతి సమయంలోనే రైతుల పండించిన ధాన్యరాశులు ఇళ్లకుచేరుతాయని తెలిపారు.తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలో అనేక ప్రాంతాలలో ఈ సంక్రాంతి సందర్భంగా అనేక రకాల క్రీడలు నిర్వహించి, మన సంస్కృతి, సంప్రదాయాలను నేటితరం యువతకు తెలిసే విధంగా కృషి చేస్తారని గుర్తు చేశారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో మన సంస్కృతి సంప్రదాయాలకు సంబంధించిన ప్రతి వేడుక విద్యార్థులకు తెలిసే విధంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల కో డైరెక్టర్ మాగంటి సాయి సూర్య, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా కుడారై ఉత్సవం

కల్లూరు జనవరి 11(జనం సాక్షి)
కల్లూరులోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణు గోపాలస్వామి దేవాలయంలో శనివారం కుడారై ఉత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సౌమిత్రి రామాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సుప్రబాత సేవ, ఆరాధన, ధనుర్మాస వ్రతంలో 27 వ పాసురం విన్నపం చేసారు. స్వామి, అమ్మవార్లకు 108 గంగాళాలలో నైవేద్యం సమర్పించారు. అనంతరం గోదాదేవి అమ్మవారిని మాడ వీధులలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో స్థానాచార్యులు చక్రవర్తుల రామానుజాచార్యులు సహాయ అర్చకులు రఘునాథచార్యులు, ఆలయ మేనేజర్ సూర్య ప్రకాష్ మహిళా భక్తులు నానెంకాయల కస్తూరి, పుచ్చల ఉమాదేవి ముప్పిడి రజిని కాట్రస్వరూపారాణి, వెన్నం సరిత, పుర ప్రముఖులు గురివిందల అప్పలనాయుడు తుమ్మలపూడి పెద్ద పుల్లారావు,, చారు గుండ్ల సందీప్ ,నాళ్ళ నరసింహారావు, బొగ్గవరపు సీతారామచంద్ర గుప్తా, , ఆలయ మాజీ చైర్మన్ గుర్రం శ్రీనివాసరావు, రాయల మురళి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు..

## సీఎం చిత్రపటానికి పాలభిషేకం



భూదాన్ పోచంపల్లి జనవరి 11 (జనం సాక్షి ): భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద చేనేత కార్మికుల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం చేనేత అభయహస్తం పథకానికి 168 కోట్లు కేటాయింపు, నేతన్న పొదుపు కోసం 115 కోట్ల నేతన్న భద్రత కోసం 9 కోట్ల నేతన్న భద్రత భరోసా పథకానికి 44 కోట్లు కేటాయించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి చేనేత కార్మికులు శనివారం పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో ఎంతో మంది చేనేత కార్మికుల కుటుంబాలకు మేలు చేకూరుతుందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి చేనేత తుమ్మల నాగేశ్వరరావు, భువనగిరి ఎమ్మెల్యే కుమార్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టై అండ్ డై అధ్యక్షులు భారత లవ కుమార్, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తడక రమేష్, చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు అంకం పాండు, కౌన్సిలర్ బోగా భానుమతి విష్ణు, అంకం మురళి సూరపల్లి శ్రీనివాసు, మంగళపల్లి రాజా రమేష్, భారత భూషణ్, బొమ్మ హరిశంకర్, రుద్ర సూర్యప్రకాష్, బిట్ల గణేష్, కూరపాటి భాస్కర్, గుర్రం హేమలత, మెరుగు శశికళ, భోగ నరసింహ, చేనేత కార్మికులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రెజోనెన్స్ శ్రీనగర్‌లో ఘనంగా సంక్రాంతి సంబురాలు




ఖమ్మం, (జనంసాక్షి):
స్థానిక శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్‌లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముందుగానే చిన్నారుల కేరింతల నడుమ, హరిదాసుల ఆటపాటలతో, భోగిమంటలతో అంభరాన్నంటేలా సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమములో పల్లె వాతావరణాన్ని తలపించేలా రంగవల్లులు, గొబ్బెమ్మలు, గాలిపటాలు, బొమ్మల కొలువు, పిండి వంటకాలతో పాటు విద్యార్థుల హరిదాసుల వేషధారణలు, గంగిరెద్దుల ఆటలు మన సంస్కృతి, సాంప్రదాయలతో వేసిన వేషధారణలు అందరిని ఆకట్టుకున్నాయి. బంతిపూలు, చెఱుకు గడలు, మామిడి తోరణాలతో రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ సంక్రాంతి వేడుకలకు అద్భుతమైన వేదికగా మారింది. సంక్రాంతి సంబరాలలో స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు పాల్గొని మాట్లాడుతూ సూర్యభగవానుడు మకరరాశిలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా గ్రామాలలో రైతుల వ్యవసాయం సమృద్ధిగా జరిగి కొత్త పంటలు ఇంటికి వచ్చినందున భోగి, మకరసంక్రాంతి, కనుమని జరుపుకుంటామంటూ తల్లిదండ్రులు పతంగులు ఎగురవేయడానికి ఆధారమైన ధారంలాంటి వారని అన్నారు. ధారం తెగితే పతంగులు కింద పడిపోతాయంటూ విద్యార్థులు కూడా పతంగుల మాదిరిగా ఆకాశమంత ఎత్తులకు వెళ్ళి ఉన్నత స్థానాలను అధిరోహిస్తూ మన ఎదుగుదలకు కారణమైన తల్లిదండ్రులను, బందువులను, గురువులను మరచిపోకుండా విద్యను అందించిన స్కూల్‌కు, తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకరావలంటూ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు విలువలు, సంస్కృతి, సాంప్రదాయలు అందిస్తూ పండుగల గొప్పతనాన్ని తెలియజేస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే ధ్యేయంగా ప్రణాళికలు చేస్తున్నామంటూ అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కొండా కృష్ణవేణి పాల్గొని, చిన్నారులకు భోగి పండ్లు పోసి, హారతి ఇచ్చి, హరిదాసులకు ధాన్యం దానం చేసి చిన్నారులు సుఖశాంతులతో, అష్టైశ్వర్యాలతో, ఆరోగ్యంతో కలకాలం వర్ధిల్లాలని ఆశీర్వదించి అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యేయేతర సిబ్బంది విద్యార్థులకు, తల్లిదండ్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు.

### డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో కనీస సౌకర్యాలు కల్పించకుండా

# ఎలా పంపిణీ చేస్తారు..?

### టిఆర్ఎస్ కన్వీనర్, కో కన్వీనర్ ఆకో జుసునీల్, రేపాక పూర్ణ



భద్రాచలం జనవరి 11 (జనంసాక్షి):
భద్రాచలం పట్టణంలో ఇటీవల పంపిణీ చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లల్లో కనీస సౌకర్యాలు లేవని, వాటిని ఎలా పంపిణీ చేశారని, పంపిణీ చేసి నెల రోజులు కావస్తున్న వాటిల్లో కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని భద్రాచలం టిఆర్ఎస్ కన్వీనర్, కో కన్వీనర్ ఆకో జు సునీల్, రేపాక పూర్ణ తీవ్రంగా విమర్శించారు. శనివారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో వారు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారులు హడావిడిగా వరద బాధితులకు, కరకట్ట నిర్వాసితులకు, క్యాన్సర్ బాధితులకు, వితంతువులకు, కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిన ఇళ్లకు మూడు రంగుల జెండా కలర్ వేసి, ఈ ప్రభుత్వం ఇచ్చినట్టు ఆర్భాటం చేసుకున్నారని, ఎటువంటి కనీస సౌకర్యాలు లేవని ప్రజలు నివాసం ఉండడానికి వీలుగా లేవని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం విద్యుత్తు, త్రాగునీరు సౌకర్యాలు లేకుండా ప్రజలు ఏ విధంగా నివాసం ఉంటారో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. డబల్ బెడ్ రూమ్ ఇల్లు వచ్చిందని ఆనందపడాలో, ఉండడానికి వీలు లేదు అని బాధపడాలో అర్థం కాని స్థితిలో లబ్ధిదారులు ఉన్నారని అన్నారు. కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయపోతే లబ్ధిదారుల పక్షాన టీఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని హెచ్చరించారు.



## కల్లూరు లో ప్రారంభమైన రాష్ట్ర గ్రామీణ స్థాయి కబడ్డీ పోటీలు

నేరేడుచర్ల జనవరి 11 (జనంసాక్షి):
మండలంలో కల్లూరు గ్రామంలో రాష్ట్ర గ్రామీణ స్థాయి కబడ్డీ పోటీలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొనతం చిన్న వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు చలసాని శ్రీనివాసరావు, చలసాని రాజీవ్ (ఎన్ఆర్ఐ గ్రూప్లో), హుజూర్ నగర్ సిఐ చరమందరాజు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకుడు చలసాని శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కల్లూరు గ్రామంలో నిర్వహించే కబడ్డీ పోటీలలో రాష్ట్రంలోని అన్ని గ్రామాల నుండి కబడ్డీ క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆదివారం కబడ్డీ పోటీలను చూసి, క్రీడాకారులను ప్రోత్సహించడానికి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి నీటిపారుదల, పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కల్లూరు గ్రామానికి వస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల ఎస్సై రవీందర్ నాయక్, లచ్చయ్య, రామారావు, పట్టయ్య, మాధవరావు, సత్యనారాయణ, భాస్కరరావు, జ్యోతి బాబు, సురేష్ రెడ్డి, వెంకటేశ్వర్లు, నాగరాజు, వినోద్, హుస్సేన్, ప్రేమ్ కుమార్, గురవయ్య, హరికృష్ణ, భార్గవ్, సతీష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## బ్రెయిన్ స్ట్రోక్ బాధితురాలికి వసుధ చేయూత

భద్రాచలం, జనవరి 11 (జనం సాక్షి): భద్రాచలం కు చెందిన హెూంగార్డు ఎం. సత్యనారాయణ సతీమణి, బ్రెయిన్ స్ట్రోక్ బాధితురాలు రమ కు వసుధ ఫౌండేషన్ చేయూతనందించింది. అత్యవసరంగా ఆమె వైద్యం కోసం వసుధ ఫౌండేషన్ ను ఆర్థిక సహాయం అందించాలని సత్యనారాయణ కోరారు. ఈ విషయంపై వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు సానుకూలంగా స్పందించి రూ. 10 వేలు చెక్ ద్వారా అందించాలని వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాస రాజును కోరారు. కాగా శనివారం చెక్కును ఆమె భర్త హెూంగార్డు సత్యనారాయణ కు భద్రాచలం ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ఏజెన్సీలో విద్యా, వైద్య రంగాలకు వసుధ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో సైతం ఇటువంటి సేవలను మరింతగా కొనసాగాలని ఆకాంక్షించారు. బ్రెయిన్ స్ట్రోక్ బాధితురాలు రమ కు వసుధ ఫౌండేషన్ ఇప్పటికే రూ. 20 వేలు చికిత్స కోసం అందజేయగా రెండో విడతగా రూ. 10 వేలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు, సభ్యులు పివీ సత్యనారాయణ, ఎస్కే షరీఫ్ పాల్గొన్నారు.

### స్వామి వివేకానంద జయంతిని

# జయప్రదం చేయండి

### రామకృష్ణ సేవా సమితి అధ్యక్షురాలు మువ్వా దమయంతి



భద్రాచలం జనవరి 11 (జనం సాక్షి):
నేడు కూ నవరం రోడ్డులోని రామకృష్ణ సేవా సమితి కార్యాలయంలో స్వామి వివేకానంద 162 వ జయంతిని ఘనంగా నిర్వహించనున్నట్లు రామకృష్ణ సేవా సమితి అధ్యక్షురాలు మువ్వాదమైంది పిలుపునిచ్చారు. ఈ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తల్లం వెంకటరావు హాజరవుతున్నట్లు ఆమె తెలిపారు. అలాగే మరి కొంతమంది పట్టణ ప్రముఖుల్ని ఈ యొక్క కార్యక్రమానికి ఆహ్వానించామన్నారు. స్వామి వివేకానంద జన్మదినాన్ని జాతీయ యువజన ఉత్సవంగా భారత ప్రభుత్వం ప్రకటించటం గర్వించదగ్గ అంశమని, ఈ కార్యక్రమంలో యువకులు విశిష్ట సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వెంకటేశ్వర్లు, బాలకృష్ణ, సుబ్బరాజు, రాంబాబు, రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వేణుగోపాల స్వామి ఆలయంలో కుడారై

చంద్రుగొండ, జనవరి 11( జనం సాక్షి):
చంద్రుగొండ మండల కేంద్రంలోని శనివారం రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో కుడారై కార్యక్రమాన్ని పూజారి వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు తదితన హాజరై ప్రత్యేక పూజలు పాల్గొని తీంర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాలలో మహిళ భక్తులు పాల్గొన్నారు.



# సంక్రాంతి సంబరాల త్రివేణి



ఖమ్మం, (జనం సాక్షి):
ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల అధ్యాపకులు భోగి పళ్ళను పోసి ఆశీర్వదించారు. బాలికలు చక్కని రంగురంగుల ముగ్గులు వేసి గొబ్బిళ్ళను పెట్టి పాటలు పాడారు మరియు బాలురు పతుంగులు ఎగురవేసి ఆహ్లాదం తో కేరింతలు వేశారు. విద్యార్థులు రకరకాల వేషధారణలను ధరించి పండగ సంబరాల్లో పాల్గొన్నారు పాఠశాల ఆవరణలో భోగి మంటలు వేశారు పాలు పొంగిచ్చి పొంగళ్లను చేశారు హరిదాసులు కోడి పందాలు మొదలైన అంశాలను ప్రదర్శించారు. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ రైతులకు పంటలన్నీ చేతికొచ్చి చక్కని ఆనందంగా వేడుకలు చేసుకోవడమే సంక్రాంతి అని సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడం ఉత్తరాయణంలోనే జరుగుతుందని ఇది ఎంతో పవిత్రమైన కాలమని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళి కృష్ణ పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ వైస్ ప్రిన్సిపాల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సంక్రాంతి శోభతో కళకళలాడిన స్మార్ట్ కిడ్జ్ పాఠశాల..

◆ పాఠశాల ప్రాంగణంలో భోగి, సంక్రాంతి, కనుమ పండుగల సంబురాలు..

◆ హరిదాసు కీర్తనలు , గొబ్బెమ్మలు, రంగవల్లులతో కోలాహలం..



ఖమ్మం, జనవరి 11, (జనం సాక్షి): సంక్రాంతి పర్వదిన శోభతో స్మార్ట్ కిడ్జ్ పాఠశాల శనివారం కళకళలాడింది. తెలుగు లోగిళ్లలో ప్రధానమైన పెద్ద పండుగ సంక్రాంతి పర్వదిన సంబురాలు స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ఆనందోత్సవాలతో నిర్వహించారు. తెలుగుదనం , సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తూ ప్రకృతి పండుగ సంక్రాంతి ని పాఠశాల విద్యార్థులు హుషారుగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణాన్ని రంగురంగుల ముగ్గులతో శోభాయమానంగా తీర్చిదిద్ది గొబ్బెమ్మలను నవధాన్యాలతో , గౌరీ మాతతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హరిదాసు కీర్తనలు, డు డూ బసవన్నల ఆటపాటలతో , గాలిపటాలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. భోగి పర్వదిన వేడుకలలో భోగి మంటలు వేసి భోగి కుండల్లో పొంగలి వండి అందరికీ పంచి చిన్నారులకు భోగి పండ్లు పోసే సన్నివేశాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ధాన్య రాశులతో, పాడిపంటలతో కుటుంబ సభ్యులు సరదాగా సంబురంగా జరిపుతూ ఎడ్ల పందాలు, కోడిపందాలతో హుషారుగా నిర్వహించే సంక్రాంతి పర్వదిన సంబురాలు సన్నివేశాలు అందరినీ హూషారెత్తించాయి. రైతన్నలు జీవన నేస్తాలతో జరుపుకునే కనుమ పర్వదిన సంబురాలు అందరినీ అబ్బురపరచాయి. పాఠశాల చిన్నారులు బొమ్మల కొలువు పెట్టి మూడు పర్వదినాల వేడుకలను సంబురాల సంక్రాంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ తెలుగింటి పర్వదినాలలో సంక్రాంతి పర్వదినానికి ప్రముఖ ప్రాధాన్య స్థానం ఉందన్నారు. చిన్నారుల నుంచి మొదలుకొని అన్ని వయసులవారు సంక్రాంతి సంబరాలలో పాల్గొని కుటుంబ సభ్యులతో ఉత్సాహంగా అందరూ కలిసిమెలిసి ఈ ప్రకృతి పండుగను జరుపుకునే సాంప్రదాయం అనాదికాలం నుంచి ప్రతి ఒక్కరిని చైతన్యం చేస్తుందని తెలియజేశారు. మూడు పండుగలు కలిసిన పెద్ద పండుగ సంక్రాంతి సంబరాలు పల్లె, పట్టణం తారతమ్యం లేకుండా ఇంటింటా కోలాహలంగా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# రంగవల్లుల లోగిలి త్రివేణి ఆవరణం



ఖమ్మం, (జనం సాక్షి): సంక్రాంతి పండుగ సందర్భంగా త్రివేణి పాఠశాల ఖమ్మంలో విద్యార్థుల తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలకు ముగ్గుల పోటీ, పురుషులకు పతంగులు తయారు చేయడంలోనూ పోటీలను నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు ఈ పోటీలో పాల్గొని పాఠశాల ఆవరణలో రంగు రంగుల రంగవల్లులతో సంక్రాంతి శోభను ఆవిష్కరించారు. రంగు రంగుల పతంగులను తయారుచేసి ఆకాశంలో ఎగరేసి రంగుల మయం చేశారు. పంటలు చేతికొచ్చి రైతులంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా నోవాటో వేడుకలు..



ఖమ్మం రూరల్, జనవరి 11(జనం సాక్షి ) : మండలం లోని శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ కాలేజీ నందు నోవాటో వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ డిప్లోమా విద్యార్థుల అభ్యున్నతికి కళాశాల ఎంతగానో కృషి చేస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులకు కావలసిన అన్ని రకాల సదుపాయాలు సాంకేతికతను అందించడానికి కళాశాల ఎల్లప్పుడూ ముందుంటుంది అన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్బి టెట్ చైర్మన్ పుల్లయ్య మాట్లాడుతూ పాలిటెక్నిక్ డిప్లమా విద్యార్థులు ఫ్రెషర్స్ పార్టీ నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. సాంకేతిక రంగంలో జరిగేటటువంటి మార్పులను అవగాహన చేసుకుని దానికి అనుగుణంగా విద్యార్థి తనకు తాను మార్పు చెందిన అప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి అవకాశం ఉంటుందన్నారు. నూతన సాంకేతిక సామాజిక స్పృహను జోడించి అభ్యసించడం ద్వారా విద్యార్థులు ఎంతో ఉన్నత భవిష్యత్తును ఉన్నత స్థానాన్ని చేరుకోవడానికి సాధ్యమవుతుందని తెలిపారు. కళాశాల డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ విద్యార్థులకు ఇంటర్మీడియట్ వయసు అంటే సర్దుబాటు సమయం అని అర్థం ఈ సమయంలో వారు తీసుకునే నిర్ణయాలు వారి భవిష్యత్తును నిర్ణయిస్తాయి కాబట్టి ప్రతి విద్యార్థి తా ఆమె భవిష్యత్తులో ఎలా ఉండాలో నిర్ణయించుకోవడానికి ఇది సరైన సమయం అన్నారు. విద్యార్థులు ఎంచుకున్న మార్గంలో విజయం సాధించడానికి మా శ్రీ చైతన్య విద్యాసంస్థలు తగినంత సహాయ సహకారాలు అందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్ సాయి గీతిక, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ మురళీకృష్ణ, కళాశాల బి ఓ జి మెంబెర్ ప్రొఫెసర్ కృష్ణ మూర్తి, డాక్టర్ సుదర్శన్, ప్లేసెమెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, కార్పొరేట్ సంస్థల డిప్లొమా ఇంచార్జి కృష్ణ ప్రసాద్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, సెక్రటరీ పుల్లయ్య, కళాశాల విభాగల అధిపతులు శ్రీ కుమార్ ,హరి ప్రసాద్, చిరంజీవి ,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.




## భద్రత వారోత్సవాల ప్రారంభం

మేళ్లచెరువు( జనం సాక్షి ) స్థానిక మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ నందు 36వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల ప్రారంభ సమావేశాలను సంస్థ ప్రెసిడెంట్ వర్క్స్ మరియు యూనిట్ హెడ్ యన్.శ్రీనివాసరావు భద్రతా పతాకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం లో రోడ్డు భద్రత నియమాలపై అవగాహన లేకుండా,ట్రాఫిక్ రూల్స్ ను పాటించకుండా కొన్ని లక్షల మంది రోడ్డు ప్రమాదాలకు గురి అవుతున్నారు అని, ప్రతి ఒక్కరు పరిశ్రమ లోనే కాకుండా రోడ్డు పై ప్రయాణం చేసే వారు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియామవాళిని పాటించాలి అన్నారు. ప్రస్తుతం ప్రతివారు సొంత వాహనాలను ఉపయోగిస్తున్నారు అని, అందుకే వాహనాలను నడిపేటప్పుడు రోడ్డు భద్రత పై అవగాహన పెంచుకోవాలి అని, పరిమిత వేగంతో ప్రయాణం చేస్తూ సీట్ బెల్ట్ మరియు హెల్మెట్ ధరించటం అలవాటుగా మార్చుకోవాలి అని అన్నారు. తల్లితండ్రులు బాధ్యత గా వారి పిల్లల కు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించాలని అని అన్నారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత పై డ్రైవర్స్ కి భద్రతా నియామవాళి కరపత్రికని అయన ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం లో పర్సనల్ సీనియర్ జి. యం నాగేశ్వరావు, ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్మెంట్ నరేందర్, సేఫ్టీ డి. జి. యం సూర్యనారాయణ, సీనియర్ మేనేజర్ వేణు నాయుడు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

# చేనేత అభయహస్తంతో నేతన్నలకు ఎంతో మేలు

### సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): రూ.168 కోట్లతో చేనేత అభయ హస్తం ద్వారా నేతన్నలకు పొదుపు ,భద్రత ,భరోసా పథకాలకు సీఎం రేవంత్ రెడ్డి ఆమోదం తెలపడం హర్షనీయమని సూర్యాపేట చేనేత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కదారి బిక్షం అన్నారు. శనివారం జిల్లా చేనేత సహకార సంఘంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి మాట్లాడారు. రాష్ట్రంలోని చేనేత, జౌళి కార్మికులకు ఈ అభయ హస్తం పథకం ద్వారా అభివృద్ధికి భరోసా కలుగుతుందని అన్నారు. నేతన్న పొదుపు నిధి కింద 115 కోట్లు, నేతన్న భద్రతకు 9 కోట్లు, నేతన్న భరోసాకు 44 కోట్ల రూపాయలు కేటాయించడం చాలా సంతోషకరమని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపిన వెంటనే చేనేత , జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ ఉత్తర్వులు జారీ చేసి నేతన్నలకు ఇది సంక్రాంతి కానుక ఇచ్చారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. నేతన్నలకు అండగా ఉన్నామని మరోసారి నిరూపించారని తెలిపారు. చేనేత అభయ హస్తం పొదుపు నిధి, భద్రత ,భరోసా మూడు పథకాలకు ఏర్పాటుకు సహకరించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ,జౌళి శాఖ ఉమ్మడి జిల్లా ఏడి ద్వారక్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సూర్యాపేట జిల్లా చేనేత సహకార సంఘం శిథిలావస్థకు చేరుకుందని, దీనిని పునర్నిర్మాణానికి మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం ప్రధాన కార్యదర్శి చిలువేరు నరసింహారావు, కోశాధికారి బాల్నే మల్లయ్య, ఆ సంఘ నాయకులు నాగుల శ్రీనివాస్ , ముశం హరి , యలగందుల సాయినేత, సంగిశెట్టి ఆంజనేయులు, మోత్కూరి మధు,ముషం వెంకటనారాయణ, రుద్ర దామోదర్,యలగందుల లక్ష్మయ్య, జెల్ల శివాజీ , సూరపల్లి మార్కండేయ, భీమనపల్లి వెంకటేశ్వర్లు, జెల్లా సూర్యం తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబాలకు కొండంత భరోసా బిఆర్ఎస్ పార్టీ

**భీమాతో కార్యకర్తల కుటుంబాలకు భరోసా**

**పార్టీని నమ్ముకుని పని చేస్తున్న కార్యకర్తల..**

**కుటుంబాల్లో ధీమా నింపడానికే బీమా చెక్కులు..**

**మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**

మర్రిగూడ, జనవరి 11,( జనం సాక్షి) గులాబీ దళమంటే సీఎం కేసీఆర్‌కు ఎంతో అ'భీమా'నం. కార్యకర్తలే పార్టీకి పట్టుగొమ్మలు.. అందుకే పార్టీశ్రేణులకు ఇన్సూరెన్స్ రూపంలో భరోసా కల్పిస్తున్నారు మనీ మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు, మర్రిగూడ మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త వల్లపు కొండల్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా అతనికి మంజూరైన రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కును శనివారం హైదరాబాదులోని తన నివాసంలో కొండల్ భార్యకు అందజేశారు. ఈ సందర్భంగా మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూకార్యకర్తలకు సీఎం, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ అమలు చేస్తున్న బీమా పథకం కార్యకర్తల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నది. పార్టీ స్థాపించినప్పటి నుంచి ఉద్యమంలో భాగమవుతూ స్వరాష్ట్ర సాధన, ఆ తర్వాత బంగారు తెలంగాణ నిర్మాణంలోనూ పార్టీకి కార్యకర్తలు వెన్నంటి నిలుస్తున్నారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు మృతి చెందిన కుటుంబాలను ఆదుకునేందుకు సీఎం కేసీఆర్ బీమా పథకాన్ని తీసుకొచ్చారు. బీఆర్ఎస్ సభ్యత్వం తీసుకున్న ప్రతి నాయకుడు, కార్యకర్తకి ఈ బీమా ద్వారా రూ. 2లక్షల ఆర్థిక సాయం అందుతుంది. పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు నాయకుడికి పదవులు కట్టబెట్టేందుకే కార్యకర్తలను వాడుకుంటున్న పార్టీలకు విరుద్ధంగా బీఆర్ఎస్ నిలుస్తున్నది. ఈ పథకంలో భాగంగా మృతి చెంది న కార్యకర్తల కుటుంబాలకు ఎలాంటి పైరవీలు, మధ్య వర్తులకు తావు లేకుండా ప్రగతి భవన్ నుంచే



నేరుగా చెక్‌లు జారీ అవుతున్నాయి అని అన్నారు,కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్, రైతుబంధు సమితి మండల మాజీ కన్వీనర్ బచ్చు రామకృష్ణ, జిల్లా నాయకులు రామిడి వెంకటరమణారెడ్డి,చెరుకు లింగం గౌడ్, ఊరిపక్క నగేష్, అయిలి లక్ష్మీ నరసింహా, మాజీ సర్పంచులు కుంభం మాధవరెడ్డి, వల్లపు పర్వతాలు, గ్రామ శాఖ అధ్యక్షుడు వల్లపు సైదులు యాదవ్, నాయకులు రామిడి మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పెరిగిన ధరలకు అనుగుణంగా నిత్యావస్థర వస్తువులు సరఫరా చేయాలి

నల్లగొండ టౌన్,జనవరి11,జనం సాక్షి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నాయని పెరిగిన ధరలతో సామాన్య ప్రజలు కొనలేని తినలేని స్థితిలోకి నెట్టబడుతున్నారని పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రజా పంపిణీ ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులు సరఫరా చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. శనివారం మల్లేపల్లి మండల కేంద్రంలో సంత కాల సేకరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ పెట్టుబడు దారులకు అనుకూలమైన విధానాలు తీసుకురావడం వలన ఈరోజు పేదలపై అధిక భారాలు మోపుతున్నారని అన్నారు ధరలను నియంత్రించడంలో ఘోరంగా విఫలం చెందారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా రాష్ట్ర కమిటీ సభ్యురాలు పద్మ ,మనీషా, మంజుల,ఏకలవ్య ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## చేనేతలకు అభయ హస్తం పథకం ప్రారంభించడం హర్షనీయం

**డీసీఎంఎస్ జిల్లా డైరెక్టర్ జెల్ల వెంకటేష్**



రామన్నపేట, జనవరి 11 (జనంసాక్షి) తెలంగాణలోని చేనేత కార్మికులను ఆదుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలోని చేనేతలకు అభయ హస్తం పథకం ప్రారంభించడం హర్షనీయమని డీసీఎంఎస్ జిల్లా డైరెక్టర్ జెల్ల వెంకటేష్ తెలిపారు. 2024-25 సంవత్సరంలో 168 కోట్లు విడుదల చేయడం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పథకం ద్వారా చేనేత కార్మికునికి సంవత్సరానికి 18 వేల రూపాయలు, అనుబంధ కార్మికులకి 6000 వారి ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తుందని తెలిపారు. చేనేతల కష్టాలు తెలుసుకొని ప్రభుత్వం తెలంగాణ నేతన్న పొదుపు పథకం, నేతన్న బీమా, నేతన్న భరోసా పథకాలకుజీవోను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశంలకు, జౌళి శాఖ డైరెక్టర్ శైలజ రామయ్యర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## మేధావుల సంఘీభావ సభను విజయవంతం చేయండి

నల్లగొండ టౌన్,జనవరి11,జనం సాక్షి

ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలుకై నిర్వహించే మేధావుల సంఘీభావ సభను విజయవంతం చేయాలని మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు మామిడి సైదులు పిలుపునిచ్చారు, శనివారం హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీ లో గల ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహించే ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలుకై మేధావుల సంఘీభావ సభకు నల్లగొండ నుంచి మామిడి సైదులు ఆధ్వర్యంలో సభకు బయలుదేరారు. ఈ సందర్భంగా సైదులు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు రాజ్యాంగ విస్తృత ధర్మాసనం ఇచ్చిన తీర్పుతో ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరించి అందరికి సమన్యాయం చేయవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలు పైన ఉందన్నారు. ఎమ్మార్పీఎస్ చేస్తున్న సామాజిక న్యాయ సాధన పోరాటానికి దేశంలోని దేశం లో ఉన్న మేధావి వర్గం తమ సంపూర్ణ మద్దతును ప్రకటించిందని అందులో భాగంగానే ఎం ఈ ఎఫ్ సంఘీభావం తెలియజేస్తుంది అన్నారు. అన్ని సామాజిక సమూహాల కలయికతో జరుగుతున్న ఈ మేధావుల సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు మల్లెపాక వెంకన్న,మామిడి లింగస్వామి, వేణు, నరేష్ గట్టు మల్లన్న,బోజ్జ కిరణ్, గోపాల్,దైదవీరు,గ్యార శ్రీను,చింత ఎల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగ్గుల పోటీలు



నల్లగొండ టౌన్,జనవరి11, జనం సాక్షి

మహిళల్లో ప్రతిభను వెలిగతి వెలిక తీసేందుకు ముగ్గుల పోటీలు ఉపయోగపడతాయని మహిళా పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ విజయబాయి పేర్కొన్నారు. శనివారం 30వ వార్డులోని హౌసింగ్ బోర్డు కమ్యూనిటీ హాల్లో యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ జహంగీర్ బాబా ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలో 50 మందికి పైగా మహిళలు ఉత్సాహంగా పాల్గొని సంక్రాంతి పండుగతో పాటు సందేశాత్మకంగా వేసిన ముగ్గులు అందరిని ఆకట్టుకున్నాయి. 6 సంవత్సరాల చిన్నారుల నుండి 80 సంవత్సరాల వయసుగల మహిళలు పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గత సంవత్సరం ప్రారంభించిన ముగ్గుల పోటీ సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ నిర్వాహకుడు షేక్ జహంగీర్ బాబా మొదటి బహుమతి10 వేలు, ద్వితీయ బహుమతి 80 వేలు, తృతీయ బహుమతి 6 వేలు అందించడంతో పాటు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ కనబరిచిన ఆరుగురు చిన్నారులకు 500 రూపాయలు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ యువజన కాంగ్రెస్ టౌన్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సలీం,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొప్పు ప్రవీణ్ గౌడ్ , కొప్పు ప్రవీణ్ గౌడ్ ,నిరంజన్ రెడ్డి ,గిరీష్, యాదవ్ ,సజ్జు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సార్ ఎస్పీ కాలువలో నవజాత శిశువు మృతదేహం



ఆత్మకూరు (యస్ ) ఏ తల్లి కన్న బిడ్డో ఆ కర్కోటకరాలు మగ శిశువుకు జన్మనిచ్చి ఆ పసికందును కాలువలో వదిలి వెళ్ళడానికి ఎలా మనసుప్పిందో మాతృత్వము మరిచి అబము శుభము తెలియని పసి కందును నంద్యాల గూడెం సమీపంలోని ఎస్సారెస్పీ కాలువలో వదిలి వెళ్లడంతో పాపం ఆ పసికందు తల్లి చను పాల కోసం ఎంత అల్లాడిపోయిందో ఎంత గుక్క పెట్టి ఏడ్చి ఏడ్చి ఆ మంచుతో కప్పబడిన చలిలో ఉక్కిరిబిక్కిరై చనిపోయింది. శనివారం ఉదయం పత్తికూలి రైతులు చూసి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఆ మృతదేహాన్ని పోస్టుమాస్టర్ నిమిత్తం ఏరియా హాస్పిటల్ తరలించారు.

## జిల్లా గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా రామ్మూర్తి గౌడ్



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): జిల్లా గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కమిటీని శనివారం జిల్లా కేంద్రంలోని రాకేష్ బీఈడీ కళాశాలలో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. జిల్లా గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా బెల్లంకొండ రామ్మూర్తి గౌడ్, గౌరవ అధ్యక్షులుగా కాంపాటి రాధాకృష్ణ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా చిత్తలూరు యాదగిరి గౌడ్, కోశాధికారిగా గుణగంటి వెంకటేశ్వర్లు గౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఏలుగూరి కిరణ్ గౌడ్, అసోసియేట్ అధ్యక్షులుగా బెల్లంకొండ రామచంద్రం గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా పబ్బతి వెంకటేశ్వర్లు వ్యవహరించారు. ఈ సందర్భంగా బెల్లంకొండ రామ్మూర్తి గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధికంగా సూర్యాపేట జిల్లాలోనే గౌడ ఉద్యోగులు 800 మంది సభ్యత్వం కలిగిన అతి పెద్ద సంస్థ జిల్లా గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘమని తెలిపారు. జిల్లా గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం రిటైర్డు ఉద్యోగులు, ఉద్యోగుల సంక్షేమం కొరకు కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. జనాభా థమాషా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని, గౌడ ఉద్యోగుల కొరకు సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో మద్యం దుకాణాలను గౌడ కులస్తులకు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. నాలుగు డివిజన్ల పరిధిలో జరిగిన ఈ సమావేశంలో జిల్లా గౌడ ఉద్యోగుల సంఘం నాయకులు సాయిబాబాగౌడ్, వెంకటయ్య గౌడ్,కనకమల్లు గౌడ్, తండు అంజయ్య గౌడ్, దేశగాని పాపయ్య గౌడ్, అల్లాడి సత్యనారాయణ గౌడ్, చికూరికృష్ణ గౌడ్, మండవ కృష్ణమూర్తి గౌడ్, సురభి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా 104ఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎనిమిది వాసవి క్లబ్ లో సహకారంతో శనివారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్ చౌరస్తాలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ముగ్గుల పోటీలు, వంటల పోటీలు, పతంగుల పోటీలు నిర్వహించారు. గంగిరెద్దుల ఆటలు హరిదాసు కీర్తనలతో విద్యానగర్ ప్రాంతం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా 44వ వార్డు కౌన్సిలర్, కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై అన్ని పోటీలో పాల్గొన్న మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాసవి క్లబ్స్ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడటం కోసం ముగ్గుల పోటీలు, వంటల పోటీలు, పతంగుల పోటీలు నిర్వహించటం అభినందనీయమన్నారు. భావితరాలకు మన పండుగల విశేషాలను



తెలిపేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. వాసవి క్లబ్ రీజియన్ సెక్రటరీ యామ సంతోష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ సింగిరి కొండ రవీందర్, ఐఈసి సభ్యులు బండారు సత్యనారాయణ, తోట శ్యాంప్రసాద్, గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, క్యాబినెట్ సెక్రటరీ బిక్కుమల్ల కృష్ణ, కోశాధికారి వెంపటి శబరినాథ్, ఐపీసీలు పబ్బతి వేణుమాధవ్, రాచకొండ శ్రీనివాస్, మిర్యాల వెంకటేశ్వర్లు, గుండా శ్రీదేవి, గుడుగుంట్ల విద్యాసాగర్, ఆర్సీలు మిరియాల సుధాకర్, గుమ్మడవెల్లి శ్యామ్, డిస్టిక్ ఇన్చార్జిలు కలకోట లక్ష్మయ్య, వంగవీటి రమేష్,గుండా శ్రీధర్, మిట్టపల్లి రమేష్, గుండా సుధా మాధురి, బిక్కుమల్ల లక్ష్మి, మీలా వీరమణి, జేసీలు చల్లా లక్ష్మయ్య, తల్లాడ శ్రీనివాస్, మాడుగుల మణికంఠ,గుమ్మడవెల్లి శ్రీకాంత్, 8 క్లబ్బుల ప్రెసిడెంట్లు మంచాల శ్రీనివాస్, తప్సి అనిల్ కుమార్, ఉప్పల రవి, వెంపటి రవితేజ, మిట్టపల్లి శ్రీదేవి, దాచేపల్లి సంధ్య, బొల్లం హైమావతి, చింత వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## వాసవి, వనితా క్లబ్ ల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు..

నేరేడుచర్ల, జనవరి 11 (జనంసాక్షి)న్యూస్ : వాసవి, వనిత క్లబ్ ల ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో మా శెట్టి నర్మద ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి జె.శివాని, తృతీయ బహుమతి టి. ఉషశ్రీ అందుకున్నారు. కన్సలేషన్ బహుమతులను అనంతలక్ష్మి, స్వప్న, సాయి తులసి గెలుచుకున్నారు. బహుమతులను దాతలు రాచకొండ శోభారాణి, రాచకొండ శ్రీనివాసరావు, కొత్త లక్ష్మణ్, జోన్ చైర్మన్ గెల్లి లక్ష్మీనరసింహారావు, మాశెట్టి అమరలింగం, కందిబండ శ్రీనివాసరావు అందజేశారు. పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ దాత అయితా శంభు లింగం బహుమతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు ఈగ శ్రీనివాసరావు, కార్యదర్శి అయిత కృష్ణ సుమంత్, గర్ని జ్యోతి, కోశాధికారి నకరికంటి వంశీకృష్ణ, చెరుకు కవిత, జోన్ చైర్మన్ గెల్లి లక్ష్మీనరసింహారావు, గర్ని అరుణకుమారి, డిస్ట్రిక్ట్ చైర్మన్లు కొత్త లక్ష్మణ్, కందిబండ శ్రీనివాసరావు,డిస్టర్బ్ చైర్మన్ కందిబండ వాసంతి, జూలూరి అశోక్, పోలిశెట్టి వెంకటేశ్వర్లు, సోమప్ప దేవాలయ చైర్మన్ చిత్తనూరు సత్యనారాయణ, పాల్వాయి గోపాలకృష్ణ, ఊటుకూరు నటరాజ్, మురారి శెట్టి రమేష్, గుంటూరు మధు, పోలిశెట్టి సంధ్య, గరినే రాధిక, కంది బండ నర్మద, రాచకొండ ధనమ్మ, రాచకొండ శోభా రాణి, కందిబండ హరి ప్రసాద్, కందిమండ రోజా, కొత్త పద్మ, కందిబండ రజిని, వెంపటి వెంకన్న,కరుణ,కొత్త మాధురి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ వ్యక్తి



మర్రిగూడ, డిసెంబర్ 11,( జనంసాక్షి) రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ వ్యక్తి, రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మల్కీజ్ గూడ గ్రామానికి చెందిన గండికోట సత్యం శుక్రవారం సాయంత్రం తన సొంత బైక్ టీఎస్08 ఇవి6432 మర్రిగూడ నుండి మాల్ వైపు వెళుతుండగా, మాల్ నుండి మర్రిగూడ వైపు వెళ్తున్న గూడ్స్ వాహనం టీఎస్07 యుఎన్3314 మర్రిగూడ మండలంలోని తిరుగండ్లపల్లి గ్రామ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది, ప్రమాదంలో గాయపడ్డ గండికోట సత్యం రెండు కాళ్లు విరిగినట్లు సమాచారం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని వనస్థలిపురం లో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించినట్లు సమాచారం ఇంకా పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

## బీఆర్ఎస్ పార్టీ పార్టీ ఆఫీస్ పై దాడి చేసిన కాంగ్రెస్ దుండగులను శిక్షించాలి.

**తడకమళ్ళ రవికుమార్... బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు..**



తుంగతుర్తి జనవరి 11 (జనం సాక్షి) యాదాద్రి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు తడకమళ్ల రవికుమార్ అన్నారుశనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ ఫర్నిచర్ ధ్వంసం చేసిన దాడిలో పాల్గొన్న కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు గుర్తించి వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించాలి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత శాంతి భద్రతలు కరువైయ్యయని దానికి నిదర్శనమే ప్రతిపక్షా నాయకులపై దాడులేనని పేర్కొన్నారు. మరోసారి జరుగుకుండా పోలీసులు చెర్యలు చేపట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు బొజ్జ సాయికిరణ్, గునిగంటి సతీష్ పాల్గొన్నారు



## జినుకల రాములమ్మ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

భూదన్ పోచంపల్లి, జనవరి 11(జనం సాక్షి) : పోచంపల్లి పట్టణ కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు జినకల యాదగిరి మాతృమూర్తి మాజీ వార్డ్ మెంబర్ జినుకల రాములమ్మ శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మరణించగా, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాటీ సుధాకర్ రెడ్డి, పీఎసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, వైస్ ఛైర్మన్ బాత్క లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి

**ఎమ్మెల్యే ను కలిసిన తమ్మడపల్లి గ్రామ నాయకులు**

**గాంధీనగర్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం ప్రత్యేక నిధులు**



మర్రిగూడ, డిసెంబర్ 11, ( జనంసాక్షి) మర్రిగూడ మండలంలోని తమ్మడపల్లి గ్రామానికి అభివృద్ధి నిధులు కేటాయించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నీ హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాసంలో కలిసి తమ్మడపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు వినతి పత్రాన్ని అందించారు, బిఆర్ఎస్ ప్రభుత్వంలో గత పది సంవత్సరాల నుండి పూర్తి వివక్షతకు తమ్మడపల్లి గ్రామపంచాయతీ గురైందని, అభివృద్ధికి ఇలాంటి నిధులు కేటాయించలేదని పూర్తిగా వెనుకబడిన గ్రామాన్ని అభివృద్ధి పరచాలని గ్రామ నాయకులు ఎమ్మెల్యేని కోరారు, దీనికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సానుకూలంగా స్పందించి తమ్మడపల్లి గ్రామపంచాయతీకి తక్షణమే అభివృద్ధి నిధులు కేటాయిస్తానని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లకు విధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారని తమ్మడపల్లి కాంగ్రెస్ నాయకులు తెలిపారు, ఈ కార్యక్రమంలో తమ్మడపల్లి మాజీ సర్పంచ్ ఈడగోని కృష్ణయ్య, మర్రిగూడ మండల కాంగ్రెస్ నాయకులు ఈడగొని వెంకటేష్, గుమ్మకొండ రఘునందన్ రెడ్డి, మేకల నరసింహారెడ్డి, ఓంకార్, నజీర్ మరియు గ్రామ నాయకులు శిలుముల జంగయ్య, పాల్గొన్నారు,

## ఈనెల 13న రామన్నపేటలో ముగ్గుల పోటీలు

**మహిళలు, యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి**

**కరపత్రం ఆవిష్కరించిన నిర్వహణ కమిటీ**



రామన్నపేట, జనవరి 11 (జనంసాక్షి): రామన్నపేట పట్టణ కేంద్రంలో ఈనెల 13న సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఐద్వ, డివైఎఫ్ఐ, సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముగ్గుల పోటీల్లో మహిళలు, యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వహణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కందుల హనుమంతు, మునికుంట్ల లెనిన్ శనివారం కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా యువతలో నైపుణ్యాన్ని, స్నేహపూర్వక సంభంధాలను పెపొందించుటకు క్రీడలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే రామన్నపేట మండల స్థాయి ముగ్గుల పోటీ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికీ మొదటి బహుమతి రూ. 5016/-, రెండవ బహుమతి రూ. 3,016/-, మూడవ బహుమతి 2,016/- అందజేయనున్నారు. అలాగే పాల్గొన్న ప్రతీ మహిళకు ప్రోత్సాహక బహుమతులు కలవని వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పల్లె సత్యం, బోళ్ల వెంకన్న, గంజి అశోక్, అప్పం సంతోష్, పాల్వంచ ప్రతాప్, కుందూరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.